# Conducted Unnat Bharat Abhiyan (UBA) Survey

తేది:07.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులుగా కనమకనపల్లె, యామనూరు, చీకటిపల్లె పంచాయితీల్లోని గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్య, వైద్యం, పారిశుధ్యం, ఆరోగ్యం, వ్యవసాయం, ఉద్యోగం తదితర అంశాలపై సర్వే చేసి, సంబంధిత అధికారులతో చర్చించి క్రియాశీలక ప్రణాళిక సిద్ధం చేసి అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వర్సిటీ ఉన్నత భారత అభియాన్ వర్సిటీ సమన్వయకర్త డా.ఆర్.యశోధ తెలిపారు. మూడవ రోజు మంగళవారం చీకటిపల్లె గ్రామంలో ఇంటింటి సర్వే అనంతరం గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ గ్రామసభలో పంచాయితీ కార్యదర్శి శ్రీలక్ష్మి, పూర్వ సర్పంచ్ క్రిష్ణమూర్తి, గ్రామ వాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, వర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





